
అచ్చంపేటలో అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు


కల్వకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు


పెంట్లవెల్లిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు

యువత మత్తుకు బానిస కావొద్దు

కొల్లాపూర్: మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషిచేయాలని ఎస్‌ఐ గోపాల్, ఏఎస్‌ఐ రామస్వామిగౌడ్ సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం పట్టణంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణ అంశాలపై ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకుందాం

అచ్చంపేట రూరల్: డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటు చేసుకుందామని ఆర్డీఓ మాధవి, డీఎస్పీ శ్రీనివాసులు ప్రజలను కోరారు. పట్టణంలో బుధవారం మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల అలవాటు అనేది ఒక మహమ్మారి లాంటిదని, బంగారు భవిష్యత్‌ను నాశనం చేసే వీటికి యువత దూరంగా ఉండాలని ఆర్డీఓ, డీఎస్పీ పిలుపు నిచ్చారు.

కల్వకుర్తి టౌన్: యువత మత్తుతో పాటుగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంతో మనుషులను మరిచిపోవటమే గాక, వారికి ఇష్టం వచ్చినట్లుగా చేష్టలు చేస్తూ చివరకు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మాదక ద్రవ్యాలపై ప్రభుత్వం నిరంతర నిఘా ఏర్పాటు చేసి వాటిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

పెంట్లవెల్లి: మండలంలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్‌లో ఎస్‌ఐ రామన్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.


కొల్లాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు


ఉప్పునుంతలలో..


ఊర్కొండలో..

గుట్కా, సిగరెట్, గంజాయి, డ్రగ్స్ వాటికి ఎంతో మంది బలి అవుతున్నారని, వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మన కుటుంబం పిల్లలతోపాటు ఇతర యువకులను అదుపులో పెట్టాలని తెలిసిన వారికి నచ్చచెప్పాలని ఆయన సూచించారు.

బిజినేపల్లి: మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలకు పలు వీధుల్లో ర్యాలీ చేపట్టారు.

దోమలపెంట: దోమలపెంటలో ఎస్‌ఐ వీరమల్లు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీని కొనసాగించారు. ఎస్‌ఐ లెనిన్ యువతతో ప్రతిజ్ఞ చేయించారు. యువత సన్మార్గంలో నడుచుకుంటూ తమ జీవిత లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ఎస్‌ఐ సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థులచేత ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో ఎస్‌ఐ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

చారకొండ: మండల కేంద్రంలో ఎస్‌ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో మత్తు పదార్థాలు, వాటి వినియోగం వల్ల నష్టాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో ప్రతిజ్ఞ చేశారు.

బల్మూర్: మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించి సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ ఇందిర కోరారు. మండల కేంద్రంలో పోలీసులు విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు.

లింగాల: మాదకద్రవ్యాలు కుటుంబాలను నాశనం చేస్తాయని ఎస్‌ఐ జగన్‌మోహన్ అన్నారు. పోలీసులు, విద్యార్థులు, ప్రజలు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.

తాడూరు: మండల కేంద్రంలో ఎస్‌ఐ మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువకులచే ర్యాలీ నిర్వహించారు.


దోమలపెంటలో..


బిజినేపల్లిలో..

వెల్దండ: యువత మాదకద్రవ్యాల వినియోగంతో పెడదారి పడుతున్నారని ఏఎస్‌ఐ శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఊర్కొండ: మత్తు పదార్థాల నిర్మూలన సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్‌ఐ వీరబాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మండల పరిషత్ స్కూల్ విద్యార్థులతో కలిసి వరకు ఉర్కొండగేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్‌ఐ నరేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, అందరి కృషితోనే మాదకద్రవ్యాలను దూరం చేసుకోగలమని తెలిపారు.

అమ్రాబాద్: మాదకద్రవ్యాలు అమ్మిన వారిపై చర్యలు తప్పవని సీఐ శంకర్ నాయక్ అన్నారు. మండలకేంద్రంలోని డ్రగ్స్ నియంత్రణపై పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ నుంచి ప్రధాన వీధులగుండా కొనసాగించారు.

కోడేరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల చేత ఎస్‌ఐ కురుమూర్తి ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు.


పెద్దకొత్తపల్లిలో..


చారకొండలో..


బల్మూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు


లింగాలలో ..

వట్టెం జెడ్పీహెచ్‌ఎస్‌కు కొత్తహంగులు

బిజినేపల్లి: మండలంలోని వట్టెం జెడ్పీహెచ్‌ఎస్ భవనానికి కొత్త హంగులతో తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవార పాఠశాల భవనాన్ని పరిశీలించి విద్యార్థుల మౌళిక వసతుల్ని తీర్చడమే కాకుండా అత్యాధునిక ఏర్పాట్లు ఉండేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో అమృతరెడ్డి, రామకృష్ణ, భీమయ్య, కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.


తరగతి గదుల్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

అధిక ధరలకు మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకోండి

బల్మూర్: మండల కేంద్రంలోని మద్యం దుకాణంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ యువకులు కొట్టె తిరుపతయ్య, నర్సింహ, గడెల తిరుపతయ్య, మందుల సాయి, విజయ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న మద్యం దుకాణంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తుండగా, ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చి పట్టించామని తెలిపారు. కేవలం రికార్డులు సక్రమంగా రాయలేదని జరిమానా వేసి వదిలేశారని తెలిపారు. దీనిపై బుధవారం ఎక్సైజ్ అధికారుల వద్దకు వెళ్లి అడిగితే పొంతన లేని సమాధానం ఇస్తూ, మీకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదని నిర్లక్ష్యంగా మాట్లాడారని తెలిపారు. దీనిపై ఎక్సైజ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై ఎక్సైజ్ సీఐ కృష్ణను వివరణ కోరగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారంటూ సమాచారం మేరకు తాము వెళ్లి పరిశీలించామన్నారు. అక్కడ అలాంటిది ఏమీ లేదని లేదని, రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కేసు నమోదు చేసి ఫైన్ వేశామని తెలిపారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

చారకొండ: లక్ష్మీపద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలో కమిటీ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీ సింగ్, అమ్రబాద్ జెడ్పీటీసీ అనురాధ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

మంత్రిని కలిసిన ఉపాధ్యాయులు

మన్ననూర్: గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అనసూయను బుధవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవనంలో టీఎస్ టీడబ్ల్యూటీయూ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. పదోన్నతులు, బదిలీలు, పండిట్, పీఈటీలకు సంబంధించిన రికార్డులను ప్రభుత్వం త్వరితగతిన ముందుకు తీసుకెళ్లడంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డీవీరాజు, రాములునాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

మన్ననూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని ఎంఈఓ బాలకిషన్ తెలియజేశారు. బుధవారం అమ్రాబాద్ మండలంలోని వటువర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతలబైలు గ్రామాల్లోని పాఠశాలలను ఆయన సందర్శించారు. అదేవిధంగా చతుర్విధ ప్రక్రియలుఏ విధంగా అభ్యసిస్తున్నారని తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిగా బోధించాలని సూచించారు.

మందులు అందుబాటులో ఉంచండి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తాడూరు: పీహెచ్‌సీలో పాము కాటు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న డిమాండ్ చేశారు. బుధవారం అదనపు డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటదాసుకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని గ్రామాలలో టైఫాయిడ్, మలేరియా, అంటు వ్యాదులు వ్యాపించకుండా క్యాంపులు నిర్వహించి పేద ప్రజల ఆరోగ్యానికి భరోసానివ్వాలన్నారు. వైద్యులు ఆరోగ్య కేంద్రానికే పరిమితం కాకుండా గ్రామాలు పర్యటించి ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో హనుమంతు, బంగారయ్య, రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

మన్ననూర్: నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వటువర్లపల్లి అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ.. జిల్లాతో పాటు నియోజకవర్గంలో పార్టీ అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. కార్యకర్తలను కాపాడుకుని జిల్లాలోని నాలుగు అసెంబ్లీ స్థానాలను గెలిపించుకున్నారని అన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ టీచర్‌లకు మూడు రోజులపాటు పూర్వప్రాథమిక విద్యపై బుధవారం సూపర్‌వైజర్ అనంతలక్ష్మి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్యపై, పిల్లలకు ఏవిధంగా విద్యను నేర్పించాలో, బాలింతలకు, గర్భిణులకు అవగాహన కల్పించడంపై శిక్షన ఇచ్చారు. శివకుమార్, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

పెద్దపల్లి మాజీ సర్పంచ్‌కు ఉత్తమ అవార్డు



తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లికి చెందిన మాజీ సర్పంచ్ అనసూయకు ఉత్తమ పంచాయతీ నేషనల్ అవార్డు అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో ఈ అవార్డుకు ఎంపిక చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డును ఇచ్చారు. రాష్ట్రంలోనే మొదటి ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైటనట్లు తెలిపారు. ఆమె గ్రామంలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

పెద్దకొత్తపల్లి: వెన్నచర్ల పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేసిన రాజశేఖర్‌రావు పెద్ద ముద్దునూర్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఉపాధ్యాయులు పూలమాలలతో సన్మానించారు. ఎంపీటీసీ రవికుమార్, రాధ, భాస్కర్‌రెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

దంత వైద్యుడిని..

కొల్లాపూర్: పట్టణానికి చెందిన దంతు వైద్యుడు శ్యాంప్రసాద్‌ను ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సత్కరించారు. ఇటీవల వేకప్ తెలంగాణ అవార్డును అందుకున్నారు. వైద్యులు బిల్లా యాదగిరి, రమేష్, జయచంద్రప్రసాద్‌యాదవ్, దిలీప్, షాహిద్ పాల్గొన్నారు.

విద్యార్థులు భవిష్యత్‌లో రాణించాలి


విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కల్వకుర్తి టౌన్: విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదువుతూ కార్పొరేట్ స్థాయిలో ర్యాంకులను సాధించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోండి

తెలకపల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఈ సంతన్‌తేజ బుధవారం తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు చేసుకున్నప్పటికి జీరో బిల్లు రానివారు ఎవరైనా ఉంటే ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తు సంఖ్య, రేషన్‌కార్డు నంబర్, ఆధార్‌కార్డు నంబర్, విద్యుత్ బిల్లు, యూనిక్ సర్వీసు నెంబర్‌తోపాటు ఓటీపీ కోసం పనిచేస్తున్న మొబైల్ నంబర్ తీసుకెళ్లి సవరణ చేసుకోవాలని కోరారు.

'ఉపాధి' పనులవద్ద బోర్డులు ఏర్పాటు చేయండి

లింగాల: మండలంలోని ప్రతి గ్రామంలో వర్క్ సైడ్ నేమ్ బోర్డులను ఏర్పాటు చేయించాలని ఎంపీడీఓ ఆంజనేయులు కార్యదర్శులు, ఉపాధి పథకం సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పథకం, తాగు నీటి ఎద్దడి నివారణ, పారిశుద్ధ్య పనులను చర్చించారు. ఉపాధి పథకంలో చేపట్టిన పనుల వద్ద బోర్డుల ఏర్పాటు చేసి పని వివరాలను రాయించాలని ఎంపీడీఓ సూచించారు. ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని, సెగ్రిగేషన్ షెడ్లులో ఎరువుల తయారీ, క్రిమిటోరియం, పల్లె ప్రకృతి వనాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయని తగు చర్యలు తీసుకోవవాలని ఆదేశించారు. ఎస్ఎంఎస్ యాప్‌లో కూలీల హాజరు నమోదు చేయాలని తెలిపారు. సమావేశంలో ఎంపీఓ కర్ణనాయక్, ఏపీఎం ఇమాంఅలీ, ఈసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.


సమీక్షలో పాల్గొన్న ఎంపీడీఓ, ఆయా శాఖల అధికారులు

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మాట్లాడుతున్న జెడ్పీటీసీ రోహిణి

తాడూరు: సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారు లబ్ధి పొందేలా చూడాలని జెడ్పీటీసీ రోహిణి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీటీసీలు సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. అల్లాపూర్‌లో వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేసి అదనంగా స్తంభాలను ఏర్పాటు చేయాలని గత సమావేశంలో అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే సమస్యల పరిష్కారానికి వీలు అవుతుందని, అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. వారి పరిధి దాటిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జెడ్పీటీసీ, ఎంపీపీ తెలియజేశారు. సమావేశంలో తహసీల్దార్ ప్రమీళ, వైస్ ఎంపీపీ శివలీల, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సాహు మహరాజ్ జయంతి

కొల్లాపూర్: సాహు మహరాజ్ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలోని ఎస్టీ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించారు. చిత్రపటానికి బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో పేద వర్గాల వారి కోసం మొట్టమొదటగా పాఠశాలను స్థాపించిన మహనీయుడు సాహు మహరాజ్ అని కొనియాడారు. ఆయన సంస్థానంలో బలహీన వర్గాల ప్రజలకు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. అంటరాని వ్యవస్థను రూపుమాపడం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు అనిల్, మధు, రాజేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

రోడ్డుపై పాలు పారబోసి నిరసన

• పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఆవేదన



ఉప్పునుంతల: రెండు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో పాడిరైతులు ఆందోళన చేపట్టారు. స్థానిక పోచమ్మ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. పాలను రోడ్డుపై పారబోసి నిరసన వ్యక్తంచేశారు. 15రోజులకు ఒకసారి ఇవ్వాల్సిన పాల బిల్లులను నెలల తరబడి ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పశువులు, గేదెల పోషణకోసం ఇతరుల వద్ద అప్పులు చేస్తున్నామని చెప్పారు. ఆరు నెలల నుంచి ఈ పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ లెనిన్ చేరుకుని పాడి రైతులకు సర్దిచెప్పడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో అచ్చంపేట పాల శీతలీకరణ కేంద్రం చైర్మన్ గోపాల్‌రెడ్డి, రైతులు శివశంకర్, రమేష్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, నాగరాజు, చిన్నజంగయ్య, రాములు, మల్లయ్య, పర్వతాలు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ధర్నా

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌ను బుధవారం పంచాయతీ కార్మికులు ముట్టడించారు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటరాములు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,760 పంచాయతీలలో పనిచేస్తున్న 60వేల మంది కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ రూ.8,500 మాత్రమే చెల్లిస్తున్నారని, అదనంగా కార్మికులను పెంచాలని కోరారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి పెంచాలి


మాట్లాడుతున్న బుర్రిప్రసాద్

తెలకపల్లి: పెరుగుతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా గ్రామాలలో కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రిప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని యోగా భవనంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం గ్రామస్థాయి అధ్యక్ష, కార్యదర్శులు ముఖ్య నాయకులు జిల్లా స్థాయి శిక్షణ సదస్సులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయని, ఈ నేపథ్యంలో కనీస వేతనాల చట్టాన్ని సవరిస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు పరికరాలు, పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించాలని కోరారు. ఉపాధి మేటీలకు గుర్తింపుకార్డులు జారీచేసి కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నర్సింహ, చింతంజనేయులు, బాలస్వామి, భాస్కర్, లక్ష్మన్, నాగరాజు, వెంకటయ్య, రామకృష్ణ, కాశన్న, శంకర్, లాల్‌గౌడ్ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో వర్షం

కొల్లాపూర్: నియోజకవర్గంలో బుధవారం సాయంత్రం వర్షం కురిసింది. రోజంతా చల్లటి వాతావరణం నెలకొంది. రాత్రి కూడా చల్లటి గాలులు వీచాయి. పంటలకు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న స్థానిక రైతులకు కురిసిన వర్షం కొంత ఉపశమనం ఇచ్చింది.